



# పరలోకమునకు మార్గము

యేసు చెప్పెను :

తండ్రియొద్దకు (పరలోకమునకు) నేనే ఏకైక మార్గమును,

నేను తప్ప మరియొక మార్గము లేదు - యోహాను 14 : 6

*Paralokamunaku Maargamu*
(Telugu)

The Way to Heaven
© Malaysia Faith Mission

First Telugu Edition 1996
Three Reprints 1996-1998
Reprint 2007

Acknowledgement:
All pictures are copies from the Revised English Text - 1990

OM Authentic Books is an imprint of OM Authentic Media, the publishing division of STL OM Books India.

Published by
OM Authentic Books
P. O. Box 2190
Secunderabad 500 003
Andhra Pradesh, India.

పరలోకమునకు మార్గము గురించి మరిన్ని వివరాలు తెలిసికొనగోరినవారు
దయచేసి ఈ క్రింది చిరునామాకు వ్రాయండి :

This booklet is sponsored by CCMI

## విషయసూచిక

| | పుట |
|---|---|
| దేవుని ప్రేమ - పరలోకము - పరిశుద్ధత<br>యోహాను 3 : 16 | 4-5 |
| పాపము - పరలోకములోనికి ప్రవేశింపదు - నరకము<br>రోమీయులకు 3 : 23 | 6-7 |
| యేసుక్రీస్తు మరణించెను - పాపాన్ని ఒప్పుకొని వదిలివేయుట - క్షమింపబడుట<br>1 కొరింథీయులకు 15 : 3 -4, 1 యోహాను 1 : 9, 7 | 8-11 |
| యేసుక్రీస్తుని స్వీకరించుట - నిత్యజీవము - రక్షింపబడుట<br>ప్రకటన 3 : 20 | 12-13 |
| ఎదుగుట - బైబిలు చదువుట - ప్రార్థించుట - గుడికిపోవుట విధేయత - సాక్ష్యం<br>2 పేతురు 3 : 18 | 14-17 |

మనము దేవునిచే సృజింపబడియున్నాము.

ఆది కాండము 1 : 27

## దేవుడు మనలను ప్రేమించుచున్నాడు.

యోహాను 3 : 16, రోమా 5 : 8

### పరిశుద్ధ గ్రంథము

### ఎంతో గొప్ప ప్రేమ

దేవుడు లోకమును ఎంతో
ప్రేమించెను; కాగా ఆయన తన
అద్వితీయ కుమారునిగా పుట్టిన
వానియందు విశ్వాసముంచు
ప్రతివాడును నశింపక నిత్యజీవము
పొందునట్లు ఆయనను
అనుగ్రహించెను.


యోహాను 3 : 16

మనము ఈ లోకమును విడిచిన తరువాత
మనము పరలోకములో
ప్రవేశించవలెనని దేవుడు కోరుచున్నాడు

1 తిమోతి 2:4



### దేవుని కుమారుడైన యేసుక్రీస్తు మనలను ప్రేమించి



మన కొరకు అప్పగించుకొని దుర్నీతి నుండి విమోచించెను.

- ఎఫెసీ 5 : 2 - తీతు 2 : 14

మరి ఎవనివలనను రక్షణ కలుగదు (యేసుద్వారా తప్ప); ఈ నామమునే మనము రక్షణ పొందవలెనుగాని, ఆకాశము క్రింద మనుష్యులలో ఇయ్యబడిన మరి ఏ నామమున రక్షణ పొందలేము. అపొస్తలుల కార్యములు 4 : 12

# అందరును పాపముచేసి

దేవుడు అనుగ్రహించు మహిమను (పరిశుద్ధతను) పొందలేకపోవుచున్నారు. *రోమా 3 : 23*

పాపము చేయుట అనగా దేవుని ఆజ్ఞలను అతిక్రమించుట. 1 యోహాను 3 : 4

పాపము మనలను పరిశుద్ధదేవుని నుండి వేరుపరచుచున్నది. యెషయా 59 :1,2

## యేసుక్రీస్తునందు విశ్వాసముంచకపోవుట వలన




పాపము వలన వచ్చు జీతము మరణము అయితే దేవుని కృపావరము ప్రభువైన క్రీస్తు యేసునందు నిత్య జీవము *రోమా 6:23; హెబ్రీ 9:27*

**పాపమునకు శిక్ష అగ్నిగుండము; ఇది రెండవ మరణము (నరకము)** *ప్రకటన 21 :8; ప్రకటన 20:11-15*

నిత్యము బాధింపబడు స్థలము. *- మత్తయి 13 : 41-42*

# యేసుక్రీస్తు మన పాపముల కొరకు మరణించెను.

## మనుష్యుని సమస్య



### పాప హృదయము

ఏ పాపమైనను దేవుని పరిశుద్ధ పరలోకమును ప్రవేశింపదు.

ప్రకటన 21 : 27

మన నీతిక్రియలు లేక మంచి ప్రవర్తన మొదలగునవి మనలో ఒక్క పాపమును కూడా తీసివేయలేవు - యెషయా 64:6

మనలను మనం రక్షించుకొనలేము.

తీతు 3 : 5, ఎఫెసి 2 : 8 -9.

మన పాపములను తీసివేసి మనలను దేవుని యొద్దకు తీసుకొనివెళ్ళుటకు యేసుక్రీస్తు, ఒకే లోకరక్షకుడు, మనకు అవసరము. 1 పేతురు 3 :18

దేవుడు ఒక్కడే దేవునికిని నరులకును మధ్యవర్తియు ఒక్కడే: ఆయన క్రీస్తుయేసను నరుడు. ఈయన అందరి కొరకు విమోచన క్రయధనముగా తన్ను తానే సమర్పించుకొనెను.

1 తిమోతి 2:5 - 6


పాపములను తీసివేయుటకు యేసు ప్రత్యక్ష మాయెను; ఆయన యందు పాపమేమియులేదు 1యోహాను 3:5



## యేసుమన పాపశిక్ష భరించుటకై ఇష్టపూర్వకంగా మరణించెను.

యోహాను 10:11, 18

మనము పాపము చేసితిమి గనుక వాటి నిమిత్తమై శిక్షింపబడవలసి వున్నది. కాని



యేసునందు ఏపాపములేదు గనుక మన పాపములకు రావలసిన శిక్షను మన పక్షముగా ఆయన భరించెను.

2 కొరింథీయులకు 5 : 21

మనలను దేవుని యొద్దకు తెచ్చుటకు, అనీతిమంతులకొరకు నీతిమంతుడైన క్రీస్తు శరీరవిషయములో చంపబడియు ఆత్మ విషయములో బ్రతికింపబడి పాపముల విషయములో బ్రతికింపబడి పాపముల విషయములో ఒక్కసారే శ్రమపడెను. 1పేతురు 3 : 18

యెహోవా మనయందరి దోషములను అతని (యేసుక్రీస్తు) మీద మోపెను.


యెషయా 53 : 6

1 పేతురు 2 : 24

# ఆయన సమాధి చేయబడెను.
# మూడవ దినమున ఆయన మృతులలో నుండి తిరిగి లేచెను.

1 కొరింథీయులకు 15 : 3 – 4

## యేసుక్రీస్తు తిరిగి బ్రతికెను



లేఖనముల ప్రకారము క్రీస్తు మన పాపముల నిమిత్తము మృతిపొందెను, సమాధి చేయబడెను. లేఖనముల ప్రకారము మూడవ దినమున లేపబడెను. ఆయన కేఫాకును తరువాత పండ్రెండుగురికి కనబడెను. అటుపిమ్మట ఐదువందలకు ఎక్కువైన సహోదరులకు ఒక్క సమయమందే కనబడెను.

1 కొరింథీయులకు 15 : 3 -6

యేసు మృతులలోనుండి తిరిగి లేచిన తరువాత పదికన్న ఎక్కువసార్లు ఆయన అనేకులకు కనబడెను. 40 దినముల తరువాత ఆయన పరలోకములో ప్రవేశించెను.

అపొస్తలుల కార్యము 1 : 3

యేసు ఈ వాగ్దానము చేసెను :

"నేను తిరిగి వచ్చుచున్నాను" - యోహాను 14 :3

ఆయనయందు విశ్వాసముంచిన ప్రతివ్యక్తి శారీరకంగా చనిపోయినను ఆయన రెండవసారి వచ్చినపుడు పునరుత్థానుడై తిరిగిలేచి నిత్యము జీవించును.

యోహాను 11 : 24 - 26, హెబ్రీ 9 : 28

## అంతటను అందరును మారుమనస్సు పొందవలెనని దేవుడు మనుష్యులకు ఆజ్ఞాపించుచున్నాడు.

అపొస్తలుల కార్యములు 17 : 30

పాపములన్నింటిని ఒప్పుకొనుడి




దేవునివైపు తిరగండి




తన ప్రశస్తమైన రక్తముతో మీ హృదయమును ప్రతిపాపమునుండి కడుగుమని యేసుప్రభువుని అడుగుడి. మనపాపములను మనము ఒప్పుకొనిన యెడల, ఆయన నమ్మదగిన వాడును నీతిమంతుడును గనుక ఆయన మనపాపములను క్షమించి సమస్త దుర్నీతి నుండి మనలను పవిత్రులనుగా చేయును 1 యోహాను 1:9. దేవుని కుమారుడైన యేసురక్తము ప్రతి పాపమునుండి మనలను పవిత్రులనుగా చేయును.

1 యోహాను 1 : 7, ప్రకటన 1 : 5

రక్తము చిందించకుండ పాపక్షమాపణ కలుగదు. -హెబ్రీయులకు 9 : 22

### మీ పాపములను విడిచిపెట్టుడి

భక్తిహీనులు తమ మార్గమును విడువవలెను. దుష్టులు తమ తలంపులు మానవలెను. వారు యెహోవావైపు తిరిగిన యెడల ఆయన వారి యందు జాలిపడును. వారు దేవుని వైపు తిరిగిన యెడల ఆయన బహుగా క్షమించును.

యెషయా 55 : 7.

పాపములను దాచిపెట్టువాడు వర్ధిల్లడు వాటిని ఒప్పుకొని విడిచిపెట్టువాడు కనికరము పొందును.

సామెతలు 28 : 13



యేసు ఈ విధముగా చెప్పెను :

"...మీరు మారు మనస్సుపొందని యెడల మీరందరును అలాగే నశింతురు (నరకమునకు పోవుదురు)" లూకా 13 : 3, 5

## పశ్చాత్తాపము, అనగా :

1. మీ పాపములను బట్టి చింతించుట. 2 కొరింథీయులకు 7 : 10
2. మీ పాపములను ఒప్పుకొనుట 1 యోహాను 1 : 9
3. దేవుని వైపు తిరుగుట యెషయా 55 : 7
4. మీ పాపములను విడిచిపెట్టుట సామెతలు 28 : 13

### పై విధముగా చేసిన యెడల

మీ పాపములు క్షమించబడును. మరియు క్రీస్తు ప్రభువుయొక్క రక్తము మీ హృదయమును ప్రతిపాపము నుండి కడుగును. - 1 యోహాను 1:7,9.



### శుద్ధ హృదయము

బైబిలు ఈ విధముగా చెప్పుచున్నది :

దేవుని యెదుట మారుమనస్సుపొంది మన ప్రభువైన యేసుక్రీస్తునందు విశ్వాసముంచు వ్యక్తికి దేవుడు నిత్యజీవము అనుగ్రహించును.

అపొస్తలుల కార్యములు 20 : 21

## యేసు నీహృదయ ద్వారమును తట్టుచున్నాడు. యేసు నీహృదయములోనికి, నీ జీవితములోనికి ప్రవేశించవలెనని కోరుచున్నాడు.

ప్రకటన 3 :20

### యేసు మన హృదయపు తలుపు తట్టుచున్నాడు.

యేసు అనెను : "ఇదిగో నేను తలుపు నొద్ద నిలుచుండి తట్టుచున్నాను. ఎవడైనను నా



స్వరమువిని తలుపు తీసిన యెడల నేను అతని వద్దకు వచ్చెదను.

ప్రకటన 3 : 20

### ఆయనను ఆహ్వానించుడి

యేసును మీ హృదయంలో ఆహ్వానించి మీ జీవితమును ఆయన ఆధీనంలో ఉంచుకొనుమని అడుగుడి.

### ప్రార్థన ఉదాహరణ

పరలోకపు తండ్రీ నాపాపములను బట్టి నన్ను క్షమించి నాహృదయమును ప్రతి పాపమునుండి కడిగి నా హృదయము లోనికి వచ్చి నా జీవితాన్ని నీ ఆధీనంలో ఉంచుకొనుము. వందనములు.

### ఇక విశ్వసించుడి

దేవుని వాగ్దానమును బట్టి ఆయన నిన్ను క్షమించి, నీ హృదయమును ప్రతిపాపము నుండి కడిగెనని (1 యోహాను 1:9) మరియు ఆయన పరిశుద్ధాత్మ నీ హృదయములోనికి మరియు నీ జీవితం లోనికి ప్రవేశించెనని విశ్వసించుము. (ప్రకటన 3 : 20) ఇది దేవుడు మీకిచ్చిన వాగ్దానము : "నిన్ను ఏ మాత్రమును విడువను, నిన్ను ఎన్నడును ఎడబాయను." (హెబ్రీయులకు 13 : 5) మనము దేవుని యొక్క అన్ని వాగ్దానములను పరిపూర్ణంగా నమ్మ వచ్చును. ఎందుకనగా దేవుడు అబద్ధ మాడుట అసంభవము.

హెబ్రీ 6 : 8, తీతు 1 : 2



మీరు యేసు ప్రభువును మీ హృదయములోనికి రమ్మని ఆహ్వానించిన యెడల వెంటనే ఆయన పరిశుద్ధాత్మ మీ హృదయములోనికి మరియు మీ జీవితములోనికి ప్రవేశించును.

ప్రకటన 3 : 20, రోమా 8 : 9



యేసు ప్రభువునందు విశ్వాసముంచి ఆయనను ఎందరంగీకరించిరో వారందరు దేవుని పిల్లలు అగుదురు. ఎందుకనగా నిత్యజీవము యేసు ప్రభువునందున్నది.

యోహాను 1:12–13, 1 యోహాను 5 : 11 – 13

యేసు అనెను : ఒకడు క్రొత్తగా జన్మించితేనేగాని (దేవుని ఆత్మ ద్వారా జన్మించుట - ఆత్మీయ పుట్టుక) అతడు దేవుని రాజ్యమును (పరలోకము) చూడలేడు.

యోహాను 3 : 3 – 8

# ఆత్మీయముగా ఎదుగుడి

2 పేతురు 3 : 18



యెడతెగక ప్రార్థన చేయుడి

1 థెస్సలొనీకయులకు 5 : 17



ప్రతిరోజు బైబిలు చదువుడి

కొలొస్సయులకు 3 : 16

మత్తయి 4 : 4

1 పేతురు 2 : 2

2 కొరింథీయులకు 4 : 16

హెబ్రీ 1 : 1,2

2 తిమోతి 3 : 16, 17

ఈ పేతురు 1 : 20, 21



క్రమము తప్పక గుడికి హాజరగుడి

హెబ్రీయులకు 10 :25



# క్రీస్తు కొరకు జీవించుటనగా




పరిశుద్ధాత్మ సహాయముతో
దేవుని ఆజ్ఞలకు లోబడుడి.

బాప్తీస్మము పొందుడి.
మత్తయి 28 : 18–20

పరిశుద్ధాత్మతో నింపబడుడి.
ఎఫెసీయులకు 5 : 18




ఇతరులకు యేసునుగూర్చి చెప్పుడి.
అపొస్తలుల కార్యములు 1 : 8

## దేవుడు వెలుగులోనున్న ప్రకారము మనమును వెలుగులో నడువవలెను. 1 యోహాను 1 : 7

(ప్రతి దినము పరిశుద్ధ దేవునితో సహవాసము కలిగియుండుడి)

దేవుడు వెలుగైయున్నాడు (పరిశుద్ధుడు); ఆయన యందు చీకటి (పాపము) ఏమాత్రమును లేదు. ఆయనతో కూడ సహవాసము కలవారమని చెప్పుకొని చీకటిలో (పాపములో) నడిచిన యెడల మనము అబద్ధమాడుచూ సత్యములో (దేవుని వాక్యములో) జీవించువారము కాము. 1 యోహాను 1 : 5-7, 1 పేతురు 1 : 15 – 16



పాపము ఎల్లప్పుడు పరిశుద్ధ దేవునితో సహవాసము తెంచివేయును. కాని మన పాపములను ఆయన యెదుట ఒప్పుకొని వాటిని విడిచిన యెడల దేవుడు మనలను క్షమించును. మరియు దేవుని కుమారుడైన యేసు రక్తము మనలను ప్రతి పాపము నుండి శుద్ధీకరించును. ఆ తరువాత మనము దేవునితో కోల్పోయిన సహవాసము తిరిగి పొందగలము.

1 యోహాను 1 : 5 –7, 9.



## వెలుగులో నడచుటకు దేవుడు సహాయపడు రీతి

(పరిశుద్ధ జీవితము జీవించుటకు)

ఆయన బైబిలులో చెప్పిన ఆజ్ఞలను, కట్టుబాట్లను అనుసరించి నడుచుచు, ఆయనకు సంతృప్తికరంగా ప్రతిదినము నడుచుకొనుటకు దేవుడు మనకు యేసుప్రభువునందు విశ్వాసము ద్వారా అధికమగు కృపను అనుగ్రహించును. మన స్వప్రయత్నముల ద్వారా దేవుని తృప్తి పరుచుట అసాధ్యము. రోమా 5 : 1,2; 2 కొరింథీ 9 : 8

రోమా 6 :14; యోహాను 15 : 5



### 1. అనుదిన జీవితము

బైబిల్ పఠనం ద్వారా ప్రార్థన ద్వారా, దేవుని వాక్యం యొక్క సత్యమునకు ఆత్మ ద్వారా లోబడుట ద్వారా మనము అనుదినము పరిశుద్ధ దేవునితో సహవాసము కలిగి యుండ వలెను. 1 పేతురు 1 : 22.

### 2. అయితే

మనము యేసుప్రభువును స్వీకరించిన తరువాత ఒకవేళ మనం పాపము చేసిన యెడల, యేసుప్రభువుని క్షమించమని అడిగి దానినుండి దూరముగా మరలవలెను తిరిగి చేయకుండునట్లు సహాయము చేయమని యేసు ప్రభుని అడుగవలెను.

### 3. (అంతేకాకుండా) అదియుగాక

మన సహవాసము దేవునితో భద్ర పరచుకొను టకై మన పొరుగువాని విషయములో ఎక్కడైనా తప్పినయెడల సరిచేసికొనవలెను.

యేసు అనెను : నేనే లోకమునకు వెలుగై యున్నాను. నన్ను వెంబడించువాడు చీకటిలో (పాపములో) నడువక జీవపు వెలుగును కలిగియుండును. యోహాను 8 : 12

మీరు వెలుగువిషయులగా ఉండుటకై వెలుగును (యేసును) విశ్వసించుడి. యోహాను 12:36

మీరు లోకమునకు వెలుగైయున్నారు. మత్తయి 5 : 14

వెలుగు (దేవుని) బిడ్డలవలె నడువుడి (జీవించుడి) ఎఫెసీయులకు 5 : 8

# పరలోక మార్గము

## 1. పుస్తక వివరణ

అ. ఈ పుస్తకములో సువార్త సందేశమును వివరించునట్లు సువార్తలోని ప్రతిభాగము ఐదు రంగులతో వివరించబడినది.

ఆ. మూడవ పుటలోని వివరణను వివరించు వ్యక్తివాడదగినది:

**పసుపు** రంగు - పరలోకమును మరియు దేవునికి మనపై నుండు ప్రేమను సూచించుచున్నది. 4-5 పుటలు

**నలుపు** రంగు - మనపాపమును మరియు శిక్షను సూచించుచున్నది. 6-7 పుటలు

**ఎరుపు** రంగు - మన పాపముల కొరకు యేసు క్రీస్తు పొందిన మరణమును (8-9పుటలు) మరియు వారి పాపముల నొప్పుకొని వాటిని విడిచిపెట్టినవారు పొందు పాపక్షమాపణను సూచించుచున్నది. (10-11 పుటలు)

**తెలుపు** రంగు - యేసు క్రీస్తు ప్రభువు నంగీకరించు వారు పొందు శుద్ధీకరణను మరియు నిత్యజీవమును సూచించుచున్నది.

**పచ్చని** రంగు - ఆత్మీయ యెదుగుదలను మరియు క్రీస్తు కొరకు జీవించుటను (14-15 పుటలు), దేవుని తోను పొరుగువానితోను ఎడతెగని సహవాసముతో నడచుటను సూచించుచున్నది. (16-17 పుటలు).

ఇ. 4-13 పుటలలోని సువార్త సందేశమును వివరించిన తదుపరి శ్రోత సులభముగా గ్రహించగలగునట్లు మరియొక మారు ముఖ్యాంశములను గుర్తింపజేయుచు మూడు పర్యాయములు పునర్వీక్షణము చేయు తరుణము కలదు

మొదటిది - అట్టమీది చిత్రము

రెండవది - చివరి అట్టమీది చిత్రము

మూడవది - మూడవ పుట. అంశములను తెలియజేయుటకు వివరించు వ్యక్తికి సహాయపడుచున్నది.



## 2. పరలోక మార్గమును ఈ పుస్తకమును వాడు విధము.

పుస్తకాంశము "పరలోకమార్గము" అను దానిని చెప్పుచు ప్రారంభించుము. తదుపరి నాలుగుపుటలలోని సందేశమును చెప్పుము. ఆరు మరియు ఏడు పుటలలోని "అందరును పాపము చేసిరి. పాపమునకు గల శిక్ష నిత్య శ్రమయైన అగ్నిగుండము" అను సందేశమును తెలియపరచుము.

ఎనిమిది మరియు తొమ్మిది పుటలందుగల "మనము శ్రమపడవలెనని దేవుడు కోరుట లేదు. మనపాపముల కొరకు పాపరహితునిగా యేసు క్రీస్తు మన శిక్షను భరించుటకు సమ్మతించిన వాడని" చెప్పవలెను. తదుపరి "యేసు క్రీస్తు మరణించి, పునరుత్థానుడాయెను" అని చెప్పుము.

### మానవుని సమస్య - పాపహృదయము

మంచితనములో నుండునట్లు ఎంతగా ప్రయత్నించినను, ఇతరులకు మేలు చేయునట్లు ఎంతగా తలంచినను, మతాసక్తి పరులై, ఆరాధనలు క్రమముగా హాజరైనను, ఇవన్ని మనలోని ఒక్క పాపమునైనను తీసివేయ లేవు. అనగా స్వప్రయత్నముల వలన మనలను మనమే రక్షించు కొనలేము. మన పాపములనుండి మనలను రక్షించునట్లు ఇందు నిమిత్తమే యేసు క్రీస్తు ప్రభువు మనకు ఆవసరము.

### పది మరియు పదునొక పుటలు.

పరలోకమును చేరగలుగుటకు ప్రశ్చాత్తాపపడవలెనను దేవుని ఆజ్ఞను పాటించవలెను. పశ్చాత్తాపపడని యెడల అగ్నిగుండములో నశించుదురని యేసు చెప్పెను (లూకా 13:3,5). పశ్చాత్తాపపడుట అనగా పాపముల నొప్పుకొని వాటినుండి మరలి దేవుని వైపు తిరుగుట. అప్పుడు మనపాపములు క్షమించబడి మన హృదయము యేసు క్రీస్తు యొక్క ప్రశస్థ రక్తముతో శుద్ధీకరించబడును. పన్నెండు మరియు పదమూడు పుటలు- మనహృదయములను యేసుక్రీస్తు ప్రభువు తట్టుచున్నాడు. మన హృదయములందు నివసింపగోరుచున్నాడు. మనము ఆహ్వానించినచో ఆయన ఆత్మ మనలో ప్రవేశించుట వలన మనకు నిత్యజీవము దొరుకుచున్నది ( ప్రకటన 3:20, I యోహాను 5:11:12).

### ప్రథమ పునర్వీక్షణము - అట్టమీది చిత్రము.

యేసుక్రీస్తు మన హృదయములందు ప్రవేశించుటతో మన పాపములు క్షమించబడినపుడే మనము ఈలోకమును విడిచినవారమై పరలోకమును

ప్రవేశించుదుము. పరలోకభూలోకముల మధ్యరక్షణ అను యొకవంతెన మనకు అవసరము. యేసుక్రీస్తు దేవుడు మన పాపములను తీసివేయునట్లు మరణింపజేసి, పాపులు పరలోకమును ప్రవేశింప గలుగు యొక మార్గము నేర్పరచెను. రక్షణ యనునది దేవుడిచ్చిన బహుమతి ఎవరైనను దీనియందు అతిశయింప తగిన క్రియలవలన జరుగనేరదు. (ఎఫెసి 2:8,9).

ఇద్దరు వ్యక్తులు (పసుపురంగు) - యేసు క్రీస్తును నమ్ముకొనుటవలన పాపములు క్షమింపబడినవి. అట్టివారు వారి జీవితములందు యేసు నంగీకరించినందున రక్షణ యను వంతెనను దాటి నిత్య జీవము పొందినవారై పరలోకమునకు వెళ్లుచున్నారు. (యోహాను 3:16).

పాపియగు మానవుడు (బూడిద రంగు) - ఇతడు తన పాపములతో పరలోకమును ప్రవేశింపలేడు. ఎందుకనగా పరలోకములో పాపమునకు తావులేదు (ప్రకటన 21:27) పాపియగు మానవుడు పాపముల నొప్పుకొని యేసుక్రీస్తు నంగీకరించినచో అతడు రక్షించబడి రక్షణ వంతెనను దాటి పరలోక మార్గములో ప్రవేశించుచున్నాడు (అపొస్తలుల కార్యములు 16:31). రక్షణ వంతెనను దాటని వ్యక్తి అగ్నిగుండములోనికి వెళ్లుచున్నాడు. "పరలోకమునందున్న తండ్రిని చేరుటకు నేను ఒక్కడనే మార్గము. వేరే మార్గము లేదు" అని యేసుక్రీస్తు చెప్పెను.

ద్వితీయ పునర్వీక్షణము - చివరి అట్టమీది చిత్రము.

జీవితములో పరలోకమునకు నడిపించు ఇరుకు మార్గము మరియు అగ్ని గుండములోనికి నడిపించు విశాలమార్గము అను రెండు మార్గములున్నవని మత్తయి 7:13, 14 వాక్య భాగము చెప్పుచున్నది. ప్రజలెందరో (బూడిద రంగు) విశాల మార్గములో నుండి నాశనమునకు (నరకము) నడిపించబడుచున్నారు. అందరము పాపము చేసియుండుట వలన నాశనమునకు నడిపించు విశాల మార్గములో యున్నాము (రోమా 3:23). ఈ పాపమునకు శిక్ష మరణము (రెండవ మరణము, అగ్నిగుండము, నరకము) రోమా 6:23, ప్రకటన 21 :8. ఇరువురు (పసుపురంగు) ఇరుకు మార్గము ఎన్ను కొనిరి. యేసును నమ్ముకొని వారి పాపముల నొప్పుకొనుట వలన క్షమించబడిరి ( I యోహాను 1:9). వీరిరువురు యేసుక్రీస్తును వారి హృదయములందు అంగీకరించిన వారై నిత్యజీవమును బొందిరి. వారు ఇరుకు ద్వారమున ప్రవేశించి పరలోకమును చేరుచున్నారు.



"ఇరుకు మార్గమును ఎన్నుకొందువా"అను ప్రశ్నకు ఔనని యొకరు జవాబిచ్చినపుడు లేక ఏమియు చెప్పని యెడల "ఇరుకు మార్గమునెన్ను కొనినచో ప్రార్థన ద్వారా యేసుక్రీస్తుతో మాట్లాడవలెను."అని ప్రోత్సహించవలెను.

పన్నెండవ పుటను త్రిప్పుము. మాదిరి ప్రార్థనను చదువుడి. "ప్రభువైన యేసూ, నా పాపములను క్షమించి ప్రతి పాపమును హృదయము నుండి తుడిచివేయుము. నా హృదయములోనికి వచ్చి నా జీవితమును స్వాధీనపరచు కొనుము. వందనములు. ఇదే నీ కోరికయైన యెడల ఇదే ప్రార్థనను చేయుము. ఆ వ్యక్తి నడుగుము: "నీ హృదయ కోరిక ఇదేనా?" ఔనని చెప్పిన యెడల కళ్ళు మూసికొనుచు యిదే రీతిని ప్రార్థించుమని చెప్పుము. రోమా 10:13.

స్వకీయ ప్రార్థననే చేయునట్లు ప్రోత్సహించుము. సహాయ పడుటకు మాదిరి ప్రార్థనను చూపించుము. అట్లు అవ్యక్తి ప్రార్థించిన తదుపరి "ఎవరికి ప్రార్థించితివి?"అని ప్రశ్నించుము. ఎందుకనగా యేసునకే ప్రార్థించెనని అవ్యక్తి గుర్తించవలసినదే. రోమా 10:13.

ఆ వ్యక్తి చేసిన ప్రార్థనలోని అంశములు అవేయని తెలిసినపుడు రక్షణ నిశ్చయతలోనికి నడిపించవలెను. ఈ క్రింది ప్రశ్నలను వేయవలెను. "యేసు ఇప్పుడు ఎక్కడ ఉన్నాడు? ఆయన ఇంకను నీ హృదయమును తట్టుచున్నాడా? లేక హృదయములోనికి ప్రవేశించియున్నాడా?". సందేహమును చూపించు చున్నట్లుండిన యెడల ప్రకటన 3:20 వాక్యభాగమును చదువుకొనుమని చెప్పి యేసు తన హృదయములోనికి వచ్చెనను నిశ్చయత వచ్చువరకు అట్లే చదువుకొనుమని చెప్పవలెను.

ఎందుకనగా బైబిలు శక్తి మంతుడగు దేవుని వాక్యమనియు దానిని పూర్ణాంగీకారముతో నమ్ముకొనవలెననియు తెలియజేయవలెను. దేవుడు అబద్ధమాడడు. మోసగించడు. తీతు 1:2.

పాపక్షమాపణ విషయములో అవ్యక్తి పాపక్షమాపణను పొందునట్లు నడిపించవలెను. ఎనిమిదవ పుట (నలుపురంగు) మరియు పదకొండవ పుట (తెలుపు రంగు) చూపించి ఆ వ్యక్తి హృదయము ఇప్పుడు ఏ రంగును సూచించుచున్నాడని అడుగుము. నలుపురంగు అని చెప్పిన యెడల ఆ వ్యక్తికి

తిరిగి దేవుడనుగ్రహించు పాపక్షమాపణ, పాపముల నొప్పుకొనుట ద్వారానే దొరుకుచున్నదని వివరించవలసినదే. I యోహాను 1:9 ఈవాక్యభాగమును చదువుకొనుచు దేవుని వాగ్దానమును నమ్మునంతవరకు అట్లు చేయుమని చెప్పవలెను.

దేవుని వాగ్దానము - పన్నెండవ పుట - హెబ్రీ 13:5 "నిన్ను విడువను, ఎడబాయను". ఇది నిజమేనని చెప్పుచు ఆ వ్యక్తిని ప్రోత్సహించవలెను.

పదునాలుగు మరియు పదునైదు పుటలు- ప్రతిదినము బైబిలు చదువుట వలన ఆత్మీయముగా యెదుగుచున్నాము. మత్తయి 1:18 నుండి ప్రారంభించి ప్రతి అధ్యాయమును చదువుము. అనుదినము అట్లు చదువుకొనుచుండుట వలన ఆత్మీయముగా యెదుగుచుందుము. క్రొత్త నిబంధనను చదివిన పిదప పాత నిబంధనను ప్రారంభించుము. దానితో పాటు క్రొత్త నిబందనను కూడ చదువుకొనుచుండుము. అట్లు బైబిలు పఠనను అలవాటుగా చేసికొనుము.

కృతజ్ఞతా స్తుతితో ప్రతి దినము ప్రార్థించవలెను. ఉదయమున లేచిన వెంటనే పాపము నుండి కాపాడుమని, అపదనుండి భద్రపరచుమని దేవుని అడుగవలెను. శోధనలను జయించునట్లు, సమస్యలు మరియు కష్టములను పరిష్కరించబడునట్లు దేవుని సహాయము కోరవలెను. ఇంకను రక్షించబడని బంధుమిత్రుల కొరకు వారును రక్షింపబడునట్లు ప్రార్థించవలెను.

క్రమముగా ఆరాధనలకు హాజరగుచు బైబిలులోని సత్యమును నేర్చుకొనుటకును, తోటి విశ్వాసుల సహవాసము కొరకు సంఘారాధనలందు దేవుని ఆరాధించవలెను. క్రీస్తు కొరకు జీవించుటయనగా దేవుని ఆజ్ఞలకు లోబడుటయే ఇది పరిశుద్ధాత్ముని ద్వారానే జరుగుచున్నది. బాప్తిస్మమును తీసికొనవలెను. మత్తయి 28:18:20. ఆత్మపూర్ణులై యుండవలెనని దేవుడు ఆజ్ఞాపించెను. ఎఫెసి 5:18. రక్షణను గూర్చిన శుభవార్తను ఇతరులకు తెలియపరచవలెను.

పదహారు మరియు పదిహేడు పుటలు- దేవుడు వెలుగునందు ఉన్నట్లు మనము వెలుగులో నడువవలెను. అనగా దేవుని తోను తోటి మానవులతోను ఎడతెగని సహవాసము నుంచుకొనవలెను. ( I యోహాను 1:5-9). చీకటి యందు నడుచుట యనగా పాపము నందు జీవించుటయే, పాపము నొప్పుకొని దానిని విడిచి పెట్టినపుడు మనము వెలుగునందు నడుచుచున్నాము.

తృతీయ పునర్వీక్షణము - మూడవ పుట. ఇది వరకు విశదీకరించిన సత్యము యొక్క తాత్పర్యము.



**పసుపు** రంగు - మూడవ పుట. దేవుని ప్రేమను గూర్చి ఈ పుస్తకము చెప్పుచున్నది. దేవుడు మనకొరకు పరలోకమును సిద్ధపరచెను. అది పరిశుద్ధమైన ఆనందకరమైన స్థలము.

**నలుపు** రంగు - పాపము వలన మనము దేవుని పరిశుద్ధ పరలోకమును ప్రవేశించలేము. అగ్ని గుండములోనికి (నరకము) వెళ్లుదుము.

**ఎరుపు** రంగు - యేసు మన పాపముల కొరకు మరణించినందున ఆయనను నమ్మి, పాపముల నొప్పుకొని వాటిని విడిచి పెట్టినపుడు ఆయన మనలను క్షమించి మనలను సమస్త పాపముల నుండి శుద్ధీకరించును.


**తెలుపు** రంగు - యేసును హృదయ కేంద్రముగా నుండునట్లు అంగీకరించుట వలన నిత్య జీవమును, శుద్ధీకరణను దేవుని నుండి బహుమతిగా పొందుదుము. దేవుని శక్తి వలన నరకమునుండి భద్రపరచ బడితిమి. పరలోకమును ప్రవేశించుట కొరకే రక్షించబడితిమి.

**పచ్చని** రంగు - బైబిలు చదువుట వలన, ప్రార్థించుట వలన, ఆరాధనలకు హాజరగుటవలన, దేవుని ఆజ్ఞలను పాటించుట వలన, యేసుపై విశ్వాసము వలననే కలుగు దేవుని వరమైన రక్షణను గూర్చి ఇతరులకు చెప్పుటవలన ఆత్మీయముగా యెదుగుచున్నాము.

యేసుక్రీస్తు నొద్దకు నీవు నడిపించిన వ్యక్తియొక్క ఆత్మీయత యెదుగును ప్రోత్సహించుటలో నిర్లక్షత చూపకూడదు. ఆ వ్యక్తి యొక్క విశ్వాసము స్థిరపరచబడు వరకు ప్రోత్సహించవలసినదే. వారమున కొక పర్యాయము వెళ్లి కలసికొనుచు, ఉత్తరము వ్రాయుచు, అవ్యక్తికి సహాయ పడునట్లు మరియొకరిని కూడ పంపుచు వారి ఆత్మీయాభివృద్ధిలో పాల్గొనవలెను.

అనేకులను పరలోకమార్గమును ఈ పుస్తకమును ప్రయోగించుట ద్వారా యేసుక్రీస్తు నొద్దకు నడిపించునట్లు దేవుడు నిన్ను దీవించునుగాక !

మలేషియ ఫెయిత్ మిషన్.



కేవలం రెండు మార్గములు మాత్రమే ఉన్నవి
విశాల ద్వారము, ఇరుకు ద్వారము మత్తయి 7: 13, 14
మనమందరము నాశనమునకు (నరకమునకు) దారితీయు
విశాల మార్గమున ప్రయాణించుచున్నాము.
రోమా 3 : 23, 6 : 23
పరలోకము
నాశనము
జీవము
పాపము
పాపము
పాపము
పాపము
పాపము
ఇరుకు మార్గము
నిత్య జీవమునకు
(పరలోకమునకు) దారితీయును.
ఇరుకు మార్గములో
ప్రవేశించుటకు, యేసు
ప్రభువును మీ పాపములను
క్షమించి మీ జీవితములోనికి
ప్రవేశించుమని అడుగుడి.
యేసు అనెను : తండ్రి
యొద్దకు (పరలోకమునకు)
చేరుటకు నేనే ఏకైక
మార్గమును, వేరొక
మార్గము లేదు.
యోహాను 14 : 6.
మీరు నిత్య జీవమునకు నడిపించె ఇరుకు మార్గమును
(పరలోకమును) ఎన్నుకొనరా?
(మాదిరి ప్రార్థన కొరకై పేజి 12 చూడండి.)
నరకము